

హోరాహోరీగా క్రికెట్ పోటీలు
కడపలో నిర్వహిస్తున్న ఏసీఏ అండర్–19 అంతర్ జిల్లాల క్రికెట్ పోటీల్లో గురువారం కృష్ణా, విశాఖ, సెంట్రల్ జోన్ జట్లు విజయం సాధించాయి. -8లో



విధి నిర్వహణలో అంకితభావం అవసరం
పోలీసులు అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందాలని ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు సూచించారు. -8లో

గరిష్టం/కనిష్టం
35.2/24.8
వాతావరణం
జిల్లాలో గురువారం 24.8 – 35.2 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గంటకు 9.8 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి.
- కడప అగ్రికల్చర్

న్యూస్‌రీల్

20న డయల్ యువర్ ఆర్ఎం
కడప కోటిరెడ్డిసర్కిల్: ఆర్టీసీ ప్రయాణికుల సమస్యల పరిష్కార నిమిత్తం ఈనెల 20వ తేదీన డయల్ యువర్ ఆర్ఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రజా రవాణాధికారి పొలిమేర గోపాల్‌రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. జిల్లా ప్రజలు, ప్రయాణికులు తమ సమస్యలు, సూచనలు, సలహాలను 99592 25848 నంబరుకు ఫోన్ లేదా వాట్సాప్ ద్వారా తెలియజేయవచ్చన్నారు.

జైళ్లశాఖ రాయలసీమ ఇన్‌చార్జి డీఐజీగా వరప్రసాదరావు
కడప అర్బన్: జైళ్ల శాఖలో రాయలసీమ జైళ్ల శాఖ ఇన్‌చార్జి డీఐజీగా వరప్రసాదరావు నియమితులయ్యారు. ప్రస్తుతం ఇన్‌చార్జి డీఐజీగా ఉన్న రాజేశ్వరయ్యను బదిలీ చేశారు. ఆయన స్థానంలో గుంటూరు రేంజ్ జైళ్లశాఖ డీఐజీగా విధులు నిర్వహిస్తున్న వరప్రసాదరావును రాయలసీమ ఇన్‌చార్జి డీఐజీగా అదనంగా బాధ్యతలను నిర్వహించాలనీ ఉన్నతాధికారులు ఆదేశించారు.

నేడు డీవైఎఫ్ఐ జిల్లా వర్క్‌షాప్
బద్వేలు అర్బన్ : పట్టణంలోని సుందరయ్య భవనంలో శుక్రవారం డీవైఎఫ్ఐ జిల్లాస్థాయి వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.చిన్ని పేర్కొన్నారు. గురువారం స్థానిక సుందరయ్య భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉక్కు పరిశ్రమ సాధన,రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ చేయాలని,నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యల పై చర్చించి భవిష్యత్ కార్యచరణ రూపొందిస్తామన్నారు. డీవైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మస్తాన్‌షరీఫ్, నాగార్జున, నాయకులు యువరాజ్, ఇమ్మానియేల్, బాలగురయ్య, అంజనేయులు పాల్గొన్నారు.

పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం
కడప సెవెన్‌రోడ్స్: జిల్లాలో కొత్తగా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చే వారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందిస్తుందని కలెక్టర్ శివశంకర్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తగా పారిశ్రామిక రంగంలోకి వచ్చే వారికి ఆర్థిక ప్రోత్సాహం అందించాలని బ్యాంకర్లను కోరారు. పారిశ్రామిక అభివృద్ధి పాలసీ 2020–23 ద్వారా ఎస్సీ ఎస్టీ కేటగిరికీ సంబంధించి మూడు యూనిట్లకు రూ. 10.57 లక్షలు రాయితీ మంజూరు చేశారు. 2023–27కు 70 యూనిట్లకుగాను రూ. 1020.49 లక్షలు, సబ్సిడీ రీఎంబర్స్‌మెంట్‌కు సంబంధించి 27 యూనిట్లకు రూ. 68.56 లక్షలు కలిపి మొత్తం 100 యూనిట్లకు రూ. 1099.62 లక్షల రాయితీ మంజూరుకు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో పరిశ్రమలశాఖ జీఎం జయలక్ష్మి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

రిమ్స్‌లో జనరల్ సర్జరీకి ఆరు పీజీ సీట్లు మంజూరు
కడప అర్బన్: కడపలోని ప్రభుత్వ సర్వజన వైద్య కళాశాల (రిమ్స్)లో జనరల్ సర్జరీ విభాగానికి ఆరు పీజీ సీట్లు మంజూరైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. సురేఖ తెలియజేశారు. అలాగే గైనకాలజీ విభాగానికి ఒక పీజీ సీటు మంజూరైందన్నారు. గురువారం తమ ఛాంబర్‌లో జనరల్ సర్జరీ విభాగం హెచ్ఓడీ డాక్టర్ వాణి, జనరల్ సర్జన్ నాగరాజుతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. సురేఖ మాట్లాడుతూ అంతకుముందు జనరల్ సర్జరీ విభాగానికి మూడు పీజీ సీట్లు ఉండేవనీ, ఇప్పుడు ఆరు రావడంతో ఆ విభాగంలో పీజీ సీట్ల సంఖ్య తొమ్మిదికి పెరిగిందన్నారు. గైనకాలజీ విభాగంలో ఇప్పటికే ఏడు పీజీ సీట్లు ఉన్నాయనీ, మరో పీజీ సీటు పెరిగిందన్నారు.

క్రికెట్ సెలక్షన్ కమిటీపై ఫిర్యాదు



సీఏవైడీ కార్యదర్శికి ఫిర్యాదు చేస్తున్న గురుప్రసాద్ తదితరులు

కడప స్పోర్ట్స్: వేంపల్లె పట్టణానికి చెందిన నేతి గురుప్రసాద్ క్రికెట్ సెలెక్షన్ కమిటీ సభ్యునిపై ఫిర్యాదు చేశారు. గురువారం కడపలోని క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ వైఎస్ఆర్ డిస్ట్రిక్ (సీఏవైడీ) కార్యాలయంలో సీఏవైడీ కార్యదర్శి అవ్వారు రెడ్డి ప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కుమారుడైన నేతి గురుచరణ్ అండర్–19 క్రికెట్ ఆడుతున్నాడని, కడపలోని ఓ ప్రైవేట్ అకాడమీలో శిక్షణ పొందుతున్నాడని, జిల్లాకు చెందిన ఓ సెలక్షన్ కమిటీ సభ్యుడు స్టేట్ మ్యాచ్‌ల్లో ఆడిస్తానని తమవద్ద కొంత మొత్తం తీసుకున్నాడని ఫిర్యాదు చేశారు. దీంతో పాటు ఇటీవల అనంతపురంలో నిర్వహించిన అండర్–19 మ్యాచ్‌ల్లో మా కుమారుడికి అవకాశం కల్పించకుండా హైదరాబాద్ అకాడమీ ప్లేయర్స్‌కు అవకాశం కల్పించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి స్పందించిన సీఏవైడీ కార్యదర్శి ఫిర్యాదును పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

పట్టు బట్టి.. కక్ష గట్టి

రాజు తలుచుకుంటే కొరడా దెబ్బలకు కరువేముంటుంది అన్నట్లు తయాంది టీడీపీ నేతల తీరు. చట్ట ప్రకారం నిష్పక్షపాతంగా విధులు నిర్వహించిన విద్యాశాఖ ఉన్నతాధికారిపై అధికార పార్టీ వేధింపుల పర్వం మొదలు పెట్టింది. విధి నిర్వహణలో చట్టపరంగా వ్యవహరించినా అభాండాలు తప్పడంలేదు. కళంకితులపై చర్యలు చేపట్టినా.. ఉపాధ్యాయులు తప్పుడు దారిలో వెళ్లకుండా సరైన మార్గంలో నడిచేలా చేసినా ఆరోపణలు తప్పలేదు. విచారణను సైతం ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది.



☛ ఈయన పేరు గంగరాజు. జెడ్పీ హైస్కూల్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా వీరపునాయునిపల్లెలో పనిచేస్తుండేవారు. అదే పాఠశాలలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయినిపై లైగింక వేధింపులకు పాల్పడ్డారు. ఆమె ప్రయాణించే స్కూటీకి అడ్డు తగులుతూ మానసిక వేధింపులకు దిగారు. మహిళా ఉపాధ్యాయిని డీఈఓ రాఘవరెడ్డికి ఫిర్యాదు చేయడంతో విచారించిన ఆయన గంగరాజును సస్పెండ్ చేశారు. తర్వాత తొండూరు మండలం అగుడూరు హైస్కూల్‌కు గంగరాజును, మహిళా టీచర్‌ను పాలగిరి హైస్కూల్‌కు బదిలీ చేశారు. మళ్లీ అవే ఘటనలు పునరావృతం, ఫిర్యాదు రావడంతో గంగరాజు సస్పెన్షన్‌కు గురయ్యారు. మహిళాటీచర్‌ను ఓబులవారిపల్లె మండలం పెద్దఓరంపాడు హైస్కూల్‌కు బదిలీ చేశారు. అయినప్పటికీ గంగరాజులో మార్పు రాలేదు. మహిళా టీచర్ తన భర్తతో కలిసి స్కూటర్‌పై వెళ్తుంటే వాహనంతో ఢీకొట్టారు. ఆ విషయాలన్నింటినీ అప్పటి ఎస్పీ సిద్ధార్థకౌశల్‌కు సదరు మహిళాటీచర్ ఫిర్యాదు చేశారు. దిశ పోలీసుస్టేషన్ ద్వారా కౌన్సెలింగ్ ఇచ్చినా మార్పు రాలేదు. దీంతో క్రైమ్ నంబర్ 405/2023 ద్వారా ఐపీసీ సెక్షన్లు 341, 324,354(డి), 506, 509 మేరకు కేసు నమోదైంది. అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు. ఆపై నిబంధనల మేరకు టీచర్ గంగరాజు సస్పెండ్ అయ్యారు.



☛ ఇతని పేరు ఏసురత్నం. 1992 నుంచి చంద్రమౌళి ఎయిడెడ్ స్కూల్‌లో అటెండర్‌గా పనిచేస్తున్నారు. ఎయిడెడ్ పోస్టు రావడంతో తనతోనే ఆ పోస్టు భర్తీ చేయాల్సిందిగా అభ్యర్థించారు. యాజమాన్యం నుంచి ఆశించిన స్పందన లేకపోవడంతో డీఈఓ, ఆర్జేడీలకు ఫిర్యాదు చేశారు. నిబంధనల ప్రకారం ఏసురత్నంతో భర్తీ చేయాల్సిందిగా ఉత్తర్వులు జారీ చేశారు. స్కూల్ యాజమాన్యం నిరాకరించడంతో విద్యాధికారులు చట్టపరమైన చర్యలు చేపట్టారు. చంద్రమౌళి స్కూల్ యాజమాన్యం ప్రతినిధులు కోర్టును ఆశ్రయించారు. ఏసురత్నం సైతం ఎస్సీ కమిషన్‌కు తన గోడును విన్నవించుకున్నారు. ఎస్సీ కమీషన్ ఏసురత్నం అటెండర్ పోస్టు ఇవ్వాల్సిందిగా ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వులను డీఈఓ, ఆర్జేడీ అమలు చేశారు.

☛ ఈ రెండు ఘటనలు డీఈఓగా ఆర్జేడీ రాఘవరెడ్డి హయాంలో చోటుచేసుకున్నవే. చట్టపరిధిలో నిబంధనల మేరకు ఉన్నతాధికారిగా చర్యలు తీసుకున్నారు. ఆయన చర్యలు మాకు అన్యాయం చేశాయంటూ టీచర్ గంగరాజు, చంద్రమౌళి స్కూల్ యాజమాన్యం పూర్వపు ఆర్జేడీ రాఘవరెడ్డిపై ఆరోపణలకు దిగారు.

- విధి నిర్వహణలో చట్టపరంగా వ్యవహరించిన ఆర్జేడీపై అభాండాలు
- వంతపాడుతూ కక్ష సాధింపు దిశగా టీడీపీ నేతల చర్యలు

సాక్షి ప్రతినిధి, కడప: మహాభారతంలో శిఖండిని అడ్డుపెట్టుకొని యుద్ధం చేసినట్లుగా పూర్వపు ఆర్జేడీ రాఘవరెడ్డిపై టీడీపీ నేతలు కక్షసాధింపు చర్యలకు దిగారు. అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవడంతో డీఈఓగా, ఆర్జేడీగా రాఘవరెడ్డి చురుగ్గా వ్యవహరించారనే పేరు ఉపాధ్యాయ వర్గాల్లో వ్యక్తమవుతోంది. కాగా, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి ప్రత్యక్ష ఫిర్యాదు మేరకు విచారణకు ఆదేశించారు. విచారణాధికారిగా ప్రసన్నకుమార్‌ను నియమించారు. ఆ మేరకు గురు,శుక్రవారాల్లో కడప కేంద్రంగా విచారణ కొనసాగుతోంది. మరోవైపు విచారణకు ఆదేశించారనే తెలియడంతోనే డీఈఓ కార్యాలయం ఎదుట సదరు అక్రమార్కులంతా టపాసులు పేల్చి ఆనందపడ్డారు. స్కూల్‌కు ఎగనామం పెట్టి ఇలాంటి చర్యలకు ఉపక్రమించారంటే వీరి ప్రవర్తనా ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చని పలువురు పేర్కొంటున్నారు. డీఈఓగా, ఆర్జేడీగా విధి నిర్వహణలో రాఘవరెడ్డి చట్టానికి లోబడి పనిచేశారా? లేదా? నిబద్ధతతో వ్యవహరించారా లేదా? అన్న విషయాన్ని పరిశీలిస్తే నిజాలు నిగ్గు తేలే అవకాశం ఉంది. అలా కాకుండా ఏకపక్షంగా విచారణ కొనసాగితే నిజాలు మరుగున పడే అవకాశం లేకపోలేదు. అంతేకాకుండా ఉన్నతాధికారుల మనోస్థైర్యంపై దెబ్బపడనుంది. కళంకితుల పట్ల తక్షణ చర్యలు చేపట్టడంతో అప్పట్లో మహిళా లోకం సైతం హర్షించింది. విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పి సమాజంలో నిష్ణాతులుగా తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులు తప్పుడు దారిలో వెళ్లకుండా ఉపయోగపడింది. సహచర మహిళా ఉపాధ్యాయినుల పట్ల సోదరభావంతో వ్యవహరించాల్సిన వారే కీచకులుగా మారకుండా నియంత్రణకు మార్గమేర్పడింది. అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలించాల్సిందిగా విచారణాధికారి ప్రసన్నకుమార్ పరిగణలోకి తీసుకోవాల్సిందిగా ఉపాధ్యాయ వర్గాలు కోరుతుండడం విశేషం.



ఆర్జేడీ, డీఈఓలను విచారిస్తున్న ఏపీ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీస్ ఎంఆర్ ప్రసన్న కుమార్

విచారణాధికారికి పత్రాల అందజేత

రాఘవరెడ్డిపై జరుగుతున్న విచారణకు సంబంధించి గురువారం యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ్‌కుమార్, పాలెం మహేష్‌బాబులు విచారణాధికారి ఏపీ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీస్ డాక్టర్ ఎంఆర్ ప్రసన్నకుమార్‌కు డీఈఓ కార్యాలయంలో కలిసి అవినీతి, అక్రమాలకు సంబంధించిన పత్రాలను అందచేశారు.

పూర్వ ఆర్జేడీ రాఘవరెడ్డిపై విచారణ ప్రారంభం
కడప ఎడ్యుకేషన్: పూర్వ ఆర్జేడీ రాఘవరెడ్డిపై వచ్చిన అవినీతి ఆరోపణలపై గురువారం విచారణ ప్రారంభమైంది. విచారణ ఆధికారిగా నియమితులైన ఏపీ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీస్ డాక్టర్ ఎంఆర్ ప్రసన్న కుమార్ కడపలోని డీఈఓ కార్యాలయానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. రాఘవరెడ్డిపై ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి జిల్లా కలెక్టర్, రాష్ట్ర గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై అప్పట్లో విచారణ ఆలస్యమైంది. అయితే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి రాష్ట్ర విద్యాశాఖామంత్రి లోకేష్‌కు మళ్లీ ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన ఉన్నతాధికారులను విచారణకు ఆదేశించారు. అయితే విచారణ జరిపే సమయంలో రాఘవరెడ్డి ఆర్జేడీ సీట్లో ఉండకూడదని విజయవాడకు బదిలీ చేయించారు. ఈ మేరకు విచారణాధికారి గురువారం విచారణ ప్రారంభించారు. ఈ విచారణ రెండు రోజులపాటు జరగనుంది. మొదటి రోజు ఆర్జేడీ రాఘవరెడ్డిని విచారించారు. ఆయన డీఈఓగా ఉన్నప్పుడు చేసిన బదిలీలు, పదోన్నతులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు.యూనియన్ నాయకులను, బాధిత ఉపాధ్యాయులను కూడా విచారించి వారి నుంచి నివేదికలను తీసుకున్నారు. రెండోరోజు ఆర్జేడీ కార్యాలయంలో విచారణ జరపనున్నారు. ఆర్జేడీ కార్యాలయంలో ఉన్న సమయంలో కొన్ని అక్రమంగా సస్పెన్షన్లు చేసినట్లు, కొంతమందికి అర్హత ఉన్నా పదోన్నతులు ఇవ్వకుండా ఆపినట్లు వచ్చిన ఫిర్యాదులపై విచారణ చేయనున్నారు

నివేదికలను ఉన్నతాధికారులకు సమర్పిస్తాం

కడప డీఈఓగా పనిచేసిన కాలంలో రాఘవరెడ్డిపై వచ్చిన ఫిర్యాదులు, ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి చేసిన ఫిర్యాదు మేరకు విచారణ వచ్చానని ఏపీ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీస్ డాక్టర్ ఎంఆర్ ప్రసన్న కుమార్ విలేకరులకు తెలిపారు. ఇక్కడ జరిగిన సంఘటనలపై అధికారులతోపాటు ఉపాధ్యాయ సంఘాలను విచారించి అందుకు సంబంధించిన రికార్డులను పరిశీలిస్తామన్నారు. అలాగే ఎవరైనా బాధితులు ఉంటే కూడా వారిని కూడా విచారిస్తామన్నారు. విచారణ ఆధారంగా వచ్చిన నివేదికలను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని ప్రసన్నకుమార్ తెలిపారు.

గరుడ వాహనంపై సౌమ్యనాథుడు

నందలూరు: నందలూరు బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి సౌమ్యనాథస్వామి శ్రీ మహావిష్ణువు అలంకారంలో గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. బ్రహ్మోత్సవాల్లో అత్యంత ప్రత్యేకమైన గరుడ సేవను తిలకించేందుకు విశేష సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. గురువారం ఉదయం పుష్పాలంకార ప్రియులైన శ్రీసౌమ్యనాథస్వామి మోహినీ అలంకారంలో శేషవాహనంపై మాఢవీధులలో ఊరేగుతూ భక్తకోటిని సమ్మోహితులను చేశారు. భక్తులు కాయా, కర్పూరం సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు.

బ్రహ్మోత్సవాల్లో నేడు..

బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం సౌమ్యనాథస్వామి ఉదయం సూర్యప్రభ, రాత్రి చంద్రప్రభ వాహనాలపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయ ఇన్‌స్పెక్టర్ కుమార్ తెలిపారు.



గరుడవాహంపై ఊరేగుతున్న సౌమ్యనాథుడు

రామయ్యను దర్శించుకున్న పురావస్తు శాఖ కమిషనర్

ఒంటిమిట్ట: ఆంధ్ర భద్రాద్రిగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి దేవాలయాన్ని గురువారం రాష్ట్ర పురావస్తుశాఖ కమిషనర్ వాణి మోహన్ దర్శించుకున్నారు. తొలుత నందలూరు సౌమ్యనాథస్వామిని దర్శించుకున్న అనంతరం ఒంటిమిట్టకు విచ్చేశారు. ఈ సందర్భంగా అధికార లాంఛనాలతో ఆమెకు స్వాగతం పలికారు. గర్భాలయంలోని మూల విరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

లింగ నిష్పత్తిలో అసమానతలు తొలగాలి

కలెక్టర్ శివశంకర్

కడప సెవెన్‌రోడ్స్: లింగ నిష్పత్తిలో అసమానతలు తొలగించడం ద్వారా సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ శివశంకర్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో పీసీ అండ్ పీఎన్‌డీటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో బాలికల శాతం తక్కువగా ఉందన్నారు. గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షలకు కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఆడపిల్ల వద్దంటూ కుటుంబంలో ఏదైనా వేధింపులకు పాల్పడుతుంటే ఆధారాలతో తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. అందుకు పారితోషికాన్ని అందిస్తామని చెప్పారు. లింగ నిర్ధారణకు పాల్పడే స్కానింగ్ సెంటర్లు, వైద్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టేందుకు విస్తృతంగా అవగాహన సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ డాక్టర్ నాగరాజు పాల్గొన్నారు.

- జిల్లాను ప్రసూతి మరణాలను జీరో స్థాయికి తీసుకొచ్చేందుకు కృషి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ వీసీ హాలులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గర్భిణులపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంచాలని వైద్యులు, ఐసీడీఎస్ సిబ్బంది కోరారు.
- ప్రభుత్వ పాఠశాలల్లో న్యూట్రిషన్ గార్డెన్స్ ఏర్పాటు చేసి మధ్యాహ్న భోజనంలో తాజాగా పండించిన కూరగాయలు వినియోగించాలని కలెక్టర్ శివశంకర్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఈఅంశంపై నిర్వహించిన అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గార్డెన్స్ ద్వారా పండించిన కూరగాయలు, ఆకుకూరలను వినియోగించుకోవాలన్నారు. గార్డెన్స్ ఏర్పాటుకు స్థలాలను గుర్తించాలన్నారు. పాఠశాలల్లో కిచెన్‌గార్డెన్స్ ఏర్పాటు చేసి సంరక్షించాలన్నారు. ఈ సమావేశంలో డీఈఓ అనూరాధ, డీఆర్‌డీఏ, ఐసీడీఎస్ పీడీలు ఆనంద్ నాయక్, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్

ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు న్యాయం


ఎస్సీ ఎస్టీ అత్యాచారాల కేసుల్లో బాధితులకు త్వరగా న్యాయం చేయడంతోపాటు పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ శివశంకర్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్‌కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూ సమస్యలు ఏవైనా ఉంటే వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించి పరిష్కరించాలని చెప్పారు. బాధితులకు న్యాయం చేయడం ఒకఎత్తయితే, భవిష్యత్తులో అట్రాసిటీ కేసులు నమోదు కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసులు, రెవెన్యూ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎస్పీ హర్షవర్ధన్‌రాజు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ హాస్టళ్లపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పోక్సోచట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టంపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించాలన్నారు. సమావేశంలో డీఆర్వో గంగాధర్‌గౌడ్, ఆర్డీఓలు, డీఎస్పీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

యూనివర్సిటీలకు ఇన్‌చార్జి వీసీలు

- వైవీయూకు ఆచార్య కె. కృష్ణారెడ్డి
- వైఎస్ఆర్ ఏఎఫ్‌యూ వీసీగా జి. విశ్వనాథకుమార్
- డాక్టర్ అబ్దుల్‌హక్ ఉర్దూ వర్సిటీకి పి.షావల్లీఖాన్


వైవీయూ/ఏఎఫ్‌యూ: యోగివేమన విశ్వవిద్యాలయం ఇన్‌చార్జి వైస్ చాన్సలర్‌గా సీనియర్ ఆచార్యులు, భౌతికశాస్త్ర పరిశోధకులు ఆచార్య కె. కృష్ణారెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈయనతో పాటు వైవీయూ వృక్షశాస్త్ర ఆచార్యులు డాక్టర్ పఠాన్ షావల్లీఖాన్‌ను కర్నూలు డాక్టర్ అబ్దుల్‌హక్ ఉర్దూ విశ్వవిద్యాలయం ఇన్‌చార్జి వైస్ చాన్సలర్‌గా నియమించింది. కడప నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ విశ్వవిద్యాలయం ఇన్‌చార్జి వైస్ చాన్సలర్‌గా ఆచార్య జి. విశ్వనాథకుమార్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీఅయ్యాయి. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు వీరు ఇన్‌చార్జి వైస్ చాన్సలర్లుగా కొనసాగనున్నారు. 2024 ఎన్నికల అనంతరం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాజ్యాంగబద్ధంగా నియమితులైన వైస్ చాన్సలర్‌లను అందరి చేత రాజీనామాలు చేయించగా, ఇటీవలే గవర్నర్ రాజీనామాలను ఆమోదించడంతో రాష్ట్రవ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాలకు సీనియర్ ఆచార్యులతో ఇన్‌చార్జి వైస్ చాన్సలర్‌లను నియమిస్తూ ఉన్నతవిద్య ప్రిన్సిపల్ సెక్రటరీ సౌరభ్‌గౌర్ ఉత్తర్వులు జారీచేశారు.

▸▸ ఆచార్య కె. కృష్ణారెడ్డి..




యోగివేమన విశ్వవిద్యాలయం భౌతికశాస్త్ర ఆచార్యులుగా పనిచేస్తున్న ఆచార్య కృష్ణారెడ్డి గారి కృష్ణారెడ్డి విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న వారిలో సీనియర్ ప్రొఫెసర్. ఈయన గతంలో వైవీయూ సైన్స్ విభాగం డీన్‌గా, ప్రిన్సిపాల్‌గా, డిస్టెన్స్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా పలు పదవులు నిర్వహించారు. దీంతో పాటు కృష్ణా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా బాధ్యతలు నిర్వహించారు. తిరుపతి ఎస్వీయూ నుంచి 1993లో పీహెచ్‌డీ పొందిన ఈయన 1994 నుంచి 96 వరకు రీసెర్చ్ అసోసియేట్‌గా పనిచేశారు. 1996 నుంచి 1999 వరకు జపాన్‌లో పోస్ట్‌డాక్టరోల్ ఫెలోగా పనిచేశారు. జపాన్‌లోని పలు విశ్వవిద్యాలయాల్లో విజిటింగ్ రీసెర్చ్ ఫెలోగా వ్యవహరించారు. అనంతరం 2007లో కడప యోగివేమన విశ్వవిద్యాలయంలో ఫిజిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నియమితులయ్యారు. అనంతరం 2008లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందడంతో పాటు 2013 వరకు కొనసాగారు. అనంతరం 2013లో ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందారు. 2019 నుంచి 2021 వరకు కృష్ణా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా పనిచేశారు. 2021 జూన్‌లో వైవీయూ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఈయన పలు కమిటీలకు, బీఓఎస్‌లకు మెంబర్‌గా, కన్వీనర్‌గా పనిచేశారు. ఐఎస్ఏఆర్, ఐఐటీ, ఐఏపీటీ, షార్, ఇస్రో సంస్థలతో కలిసి పనిచేశారు. వందల సంఖ్యలో ఈయన పరిశోధక వ్యాసాలు జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. ఇప్పటి వరకు ఈయన వివిధ సంస్థల నుంచి 25 అవార్డులను అందుకున్నారు. కాగా గతంలో కృష్ణా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా ఉన్న సమయంలోను, వైవీయూ ప్రిన్సిపాల్‌గా ఉన్న సమయంలో పలు ఆరోపణలు ఈయనపై వచ్చినప్పటికీ అవి వీగిపోవడంతో ఈయన తిరిగి పదవుల్లో కొనసాగారు.

▸▸ ఆచార్య జి.విశ్వనాథకుమార్..



ఆంధ్రా విశ్వవిద్యాలయం ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్ హెరిటేజ్ విభాగాధిపతి ఆచార్య గిడుటూరి విశ్వనాథ కుమార్ కడప వైఎస్ఆర్ ఏఎఫ్‌యూ ఇన్‌చార్జి వీసీగా నియమితులయ్యారు. 1991లో జేఎన్‌యూఎఫ్ హైదరాబాద్ నుంచి బి.ఆర్క్, 1993లో న్యూఢిల్లీ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్‌లో ఎం.ఆర్కిటెక్చర్, 2015లో ఆంధ్రా యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ పొందారు. 1993లో ఆంధ్రా విశ్వవిద్యాలయంలో లెక్చరర్‌గా ఈయన ఉద్యోగ జీవితం ప్రారంభమైంది. 2006 నుంచి 2015 వరకు అసోసియేట్ ప్రొఫెసర్‌గా, 2015లోప్రొఫెసర్‌గా పదోన్నతి పొందారు. 2019 నుంచి ఆర్కిటెక్చర్ విభాగాధిపతిగా కొనసాగుతున్నారు. ఈయన రాసిన ఆర్టికల్స్ 20 జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితం కాగా 21 అవార్డులను పొందారు. వీటితో పాటు పలు ప్రొఫెషనల్ బాడీల్లో సభ్యుడుగా ఉన్నారు.

▸▸ ఆచార్య పి.షావల్లీఖాన్..



యోగివేమన విశ్వవిద్యాలయం వృక్షశాస్త్ర ఆచార్యులు డాక్టర్ పఠాన్ షావల్లీఖాన్ కర్నూలు డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్‌గా నియమితులయ్యారు. పరిశోధకుడుగా, అకడమీషియన్‌గా ఈయనకు పేరుంది. 1992లో గేట్, యూజీసీ జేఆర్ఎఫ్ సాధించిన ఈయన 1995లో నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ ఉత్తీర్ణుల్యారు. అనంతరం లక్సెంబర్గ్‌లో పోస్టుడాక్టరోల్ ఫెలోగా పనిచేశారు. అనంతరం తైవాన్, జపాన్ సొసైటీ పరిధిలో ఫెలోగా, యంగ్‌సైంటిస్ట్‌గా పనిచేశారు. 2009–10లో ఇటలీలో విజిటింగ్ ఫ్యాకల్టీగా పనిచేశారు. ఈయన ఆధ్వర్యంలో పలు ప్రాజెక్టులు, పరిశోధనలు విస్తృతంగా కొనసాగుతున్నాయి. 2008లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా, 2013లో వైవీయూలో ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందారు. అనంతరం పలు పరిపాలన పరమైన బాధ్యతలు నిర్వహించారు. డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్, ప్రవేశాల సంచాలకులుగా, అకడమిక్ అఫైర్స్‌డీన్‌గా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం వైవీయూ వైస్ ప్రిన్సిపాల్‌గా కొనసాగుతున్నారు.

చంద్రప్రభ వాహనంపై సిద్దేశ్వరస్వామి
రాజంపేట: పదకవితాపితామహుడు తాళ్లపాక అన్నమాచార్యుల జన్మస్థలి అయిన తాళ్లపాకలో గురువారం రాత్రి చంద్రప్రభ వాహనంపై సిద్దేశ్వర స్వామి, హంసవాహనంపై శ్రీ చెన్నకేశవస్వామి ఊరేగారు. రాయచోటికి చెందిన రాజు, వెంకటేశ్వర్లు బృందాలు , మాధవరంపోడుకు చెందిన విజయ బృందం కోలాట ప్రదర్శనలతో అలరించారు. కార్యక్రమంలో తాళ్లపాక టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాలాజీ, గురుస్వామియాదవ్, వినోద్‌కుమార్, టీటీడీ విజిలెన్స్ నిఘా విభాగం ఇన్‌చార్జి గంగులయ్య, సర్పంచ్ శ్యామనబోయిన గౌరీశంకర్, టీటీడీ హిందూ ధర్మప్రచారపరిషత్ డీపీఏ గోపిబాబు, ఆర్.స్వామి నాయక్, ధర్మాచార్యులు గంగసపల్లె వెంకటరమణ, భక్తులు పాల్గొన్నారు. అంతకుముందు ధ్యానమందిరవేదికపై శ్రీ చెన్నకేశవ, శ్రీ సిద్దేశ్వరస్వాములకు ఊంజల్‌సేవ నిర్వహించారు.

దరఖాస్తుల ఆహ్వానం
కడప ఎడ్యుకేషన్: కడప రిమ్స్ వద్ద ఉన్న ప్రభుత్వ మైనార్టీ ఐటీఐలో రెండోవిడత అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రధానాచార్యులు జ్ఞానకుమార్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఫిట్టర్, మోటార్ మెకానిక్, కంప్యూటర్స్(కోపా) డీజిల్ మెకానిక్‌కు సంబంధించి పదోతరగతి పాస్, ఫెయిల్ అయిన విద్యార్థులు ఈ సీట్లకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థులు 10వ తరగతి మార్కుల జాబితా, టీసీ, కుల ధ్రువీకరణపత్రం, ఆధార్, ఫోటో, మెయిల్ ఐడీ.. మొబైల్ నెంబర్‌తో ఆన్‌లైన్లో iti.ap.gov.in లో రిజిస్టర్ చేసుకోవాలన్నారు. ఐటీఐ కార్యాలయానికి వచ్చి ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకుని వెరిఫికేషన్ చేసుకోవచ్చని చెప్పారు. దరఖాస్తుకు ఈనెల 24వ తేదీ వరకు గడువు ఉందన్నారు. వివరాలకు 8523810530 నంబర్‌లో సంప్రదించాలని ఆయన తెలిపారు.

క్లుప్తంగా

జాతీయ జట్టుకు విద్యార్థి ఎంపిక


విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపల్‌ బ్రిట్టో

పులివెందుల టౌన్‌ : పట్టణంలోని లయోలా పాలిటెక్నిక్‌ విద్యార్థి పుట్లూరు నాగతేజ తరుణ్‌ రెడ్డి జాతీయ హాకీ జట్టుకు ఎంపికయ్యారు. పులివెందుల వైఎస్సార్‌ హాకీ క్రీడా మైదానంలో జరిగిన సౌత్‌ ఇండియా హాకీ చాంపియన్‌షిప్‌ పోటీలలో ప్రతిభ కనబరచి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్‌ బ్రిట్టో విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. పతకాలు సాధించి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

వేంపల్లె : మండలంలోని శ్రీరామ్‌నగర్‌ గుట్ట ప్రాంతానికి చెందిన మల్లికార్జున టీవీఎస్‌ టూవీలర్‌ షోరూంలో మెకానిక్‌గా పని చేస్తున్నాడు. ఇతడికి ముగ్గురు పిల్లలున్నారు. గురువారం పనులు ముగించుకుని టీవీఎస్‌ బైక్‌పై ఇంటికి వెళ్లే క్రమంలో డివైడర్‌ ఢీకొని తలకు గాయాలయ్యాయి. స్థానికులు 108 వాహనంలో వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్‌ ఆసుపత్రికి తరలించారు.

పాముకాటుకు చిన్నారి మృతి

సిద్దవటం : పాముకాటుకు గురై చిన్నారి మృతిచెందినట్లు తల్లి లక్ష్మీదేవి తెలిపారు. కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. మండలంలోని మాచుపల్లె గ్రామానికి చెందిన శ్రీనివాసులు రెడ్డి, లక్ష్మీదేవి దంపతులకు కుమార్తెలు కందుల భానుశ్రీ(7), కీర్తన, కుమారుడు ప్రదీప్‌ రెడ్డి ఉన్నారు. గురువారం భానుశ్రీ తన చెల్లి కీర్తనతో కలిసి ఇంటి పక్కన ఆడుకుంటోంది. సమీపంలో ఉన్న ఇటుక పెల్లలను కదిలించడంతో అందులో ఉన్న పాము భానుశ్రీని కాటు వేసింది. ఈ విషయం అమ్మతో చెబితే కొడుతుందని భావించిన ఆమె చెల్లి కీర్తన తన అక్క తలనొప్పితో కింద పడిపోయిందని చెప్పింది. వెంటనే ఆమెను వైద్యం కోసం కడప ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు.

హోరాహోరీగా క్రికెట్‌ పోటీలు

కడప స్పోర్ట్స్‌ : కడప నగరంలోని వైఎస్‌ రాజారెడ్డి-ఏసీఏ క్రికెట్‌ మైదానం, కేఎస్‌ఆర్‌ఎం, కేఓఆర్‌ఎం మైదానాలు వేదికగా నిర్వహిస్తున్న ఏసీఏ అండర్‌-19 అంతర్‌ జిల్లాల క్రికెట్‌ పోటీల్లో గురువారం కృష్ణా, విశాఖ, సెంట్రల్‌ జోన్‌ జట్లు విజయం సాధించాయి. కేఓఆర్‌ఎం మైదానంలో నిర్వహిస్తున్న మ్యాచ్‌లో కృష్ణా, రెస్టాఫ్‌ నార్త్‌జోన్‌ జట్లు తలపడ్డాయి. టాస్‌ గెలిచిన నార్త్‌జోన్‌ జట్టు బ్యాటింగ్‌ ఎంచుకుని 47.2 ఓవర్లలో 180 పరుగుల వద్ద ఆలౌట్‌ అయింది. జట్టులోని సుశాంత్‌ 68, రోహిత్‌కుమార్‌ 51 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కృష్ణా జట్టు 37.5 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 183 పరుగులు చేసి విజయం సాధించింది. జట్టులోని సాయి అఖిల్‌ 59, శ్రీనిశ్చయ్‌ 57 పరుగులతో నాటౌట్‌గా నిలువగా, ఖాజామోహిద్దీన్‌ 54 పరుగులు చేశాడు. దీంతో కృష్ణా జట్టు 7 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది.

కడప జట్టుపై విశాఖ విజయభేరి

వైఎస్‌ రాజారెడ్డి-ఏసీఏ మైదానంలో నిర్వహించిన మ్యాచ్‌లో కడప, విశాఖ జట్లు తలపడ్డాయి. టాస్‌ గెలిచిన కడప జట్టు ఫీల్డింగ్‌ ఎంచుకుని తొలుత బ్యాటింగ్‌కు దిగిన విశాఖ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 241 పరుగులు చేసింది. జట్టులోని


తలపడుతున్న కడప, విశాఖ జట్లు

యువన్‌ 53, కె.ఎ.ఎస్‌. ప్రసాద్‌ 98 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కడప జట్టు 30.2 ఓవర్లలోనే 115 పరుగులకే ఆలౌట్‌ అయింది. జట్టులోని రోహిత్‌ 67 పరుగులు చేశాడు. దీంతో విశాఖపట్నం జట్టు 126 పరుగుల భారీ ఆధిక్యంతో విజయం సాధించింది.

సెంట్రల్‌ జోన్‌ గెలుపు

కేఎస్‌ఆర్‌ఎం మైదానంలో నిర్వహించిన మ్యాచ్‌లో రెస్టాఫ్‌ సౌత్‌జోన్‌, రెస్టాఫ్‌ సెంట్రల్‌ జోన్‌ జట్లు తలపడ్డాయి. టాస్‌ గెలిచిన సౌత్‌జోన్‌ జట్టు బ్యాటింగ్‌ ఎంచుకుని నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 232 పరుగులు చేసింది. జట్టులోని హనీష్‌ వీరారెడ్డి 102 పరుగులు చేశాడు. అర్జున్‌ 57 పరుగులు చేశాడు.


హనీష్‌ వీరారెడ్డి
సౌత్‌జోన్‌ బ్యాట్స్‌మన్‌
(102 పరుగులు)


ప్రసాద్‌
విశాఖ బ్యాట్స్‌మన్‌
(98 పరుగులు)

అనంతరం బ్యాటింగ్‌కు దిగిన సెంట్రల్‌జోన్‌ జట్టు 41.5 ఓవర్లలో 233 పరుగులు చేసి విజయం సాధించింది. జట్టులోని రేవంత్‌ నాగ కుమార్‌ 83 పరుగులు చేశాడు. దీంతో సెంట్రల్‌జోన్‌ జట్టు 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

ఐసీఎస్‌ఈ హ్యాండ్‌బాల్‌ టోర్నీ ప్రారంభం

కడప స్పోర్ట్స్‌ : కడప నగరంలోని హైదరాబాద్‌ పబ్లిక్‌ స్కూల్‌ వేదికగా ఇండియన్‌ సర్టిఫికెట్‌ ఆఫ్‌ సెకండరీ ఎడ్యుకేషన్‌(ఐసీఎస్‌ఈ) ఆంధ్ర, తెలంగాణ రీజినల్‌ హ్యాండ్‌ బాల్‌ టోర్నమెంట్‌(అండర్‌-14, అండర్‌-17, అండర్‌-19) గురువారం ఉత్సాహంగా ప్రారంభమైంది. స్థానిక హెచ్‌పీఎస్‌ క్రీడా మైదానంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్‌ అంతర్జాతీయ ఖోఖో క్రీడాకారులు లక్ష్మీదేవి, రమణయ్య మాట్లాడుతూ క్రమశిక్షణ, అంకితభావం, ఆటపై మమకారం ఉన్నతశ్రేణి క్రీడాకారులుగా తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రొఫెషనల్‌ క్రీడాకారులుగా రాణించాలంటే ప్రతి రోజూ సాధన తప్పనిసరి అని సూచించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌ పబ్లిక్‌ స్కూల్‌ ప్రిన్సిపల్‌ కల్నల్‌ ఎ.శేఖర్‌, వైస్‌ ప్రిన్సిపల్‌ యు.శ్రీనివాస


పోటీల్లో పాల్గొన్న కడప హైదరాబాద్‌ పబ్లిక్‌ స్కూల్‌ జట్టు

మూర్తి మాట్లాడుతూ క్రీడాకారులు చక్కటి క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని సూచించారు. శుక్రవారం ఫైనల్‌ మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్‌ డైరెక్టర్లు కల్యాణ్‌, తిరుమలశెట్టి ప్రసాద్‌, భీమ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వైజ్ఞానిక శిక్షణ తరగతులు

కడప కార్పొరేషన్‌ : రాష్ట్ర స్థాయి విద్య వైజ్ఞానిక, శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఏపీ మున్సిపల్‌ వర్కర్స్‌ యూనియన్‌ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సుబ్బరాయుడు పిలుపునిచ్చారు. స్థానిక కడప మున్సిపల్‌ కార్పొరేషన్‌లో గురువారం కరపత్రాలు విడుదల చేశారు. విలేకరులతో ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా మదనపల్లి హార్స్‌లీహిల్స్‌లో ఈ శిక్షణ ఉంటుందని తెలిపారు. కార్మికుల విధి విధానాలపై అవగాహన కలిగించి, చైతన్యం చేయడానికి ఈ శిక్షణ తరగతులు దోహదపడతాయన్నారు. మున్సిపల్‌ రంగంలో పని చేస్తున్న కాంట్రాక్ట్‌, ఔట్‌ సోర్సింగ్‌, ఉద్యోగ కార్మికులకు సంక్షేమ పథకాల తొలగింపు దారుణమన్నారు. అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం తక్షణమే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌


కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 300 మంది మున్సిపల్‌ వర్కర్స్‌ యూనియన్‌ నాయకులు శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జి.వేణుగోపాల్‌, ఏపీ మున్సిపల్‌ వర్కర్స్‌ యూనియన్‌ నగర అధ్యక్ష, కార్యదర్శులు వి.నరసింహులు, వి.తారక రామారావు, జిల్లా నాయకులు కె.జాన్‌, వెంకటాద్రి, రాజశేఖర్‌, తదితరులు పాల్గొన్నారు.

ప్రభాకర్‌కు న్యాయం జరిగే వరకు పోరాటం

- చంద్రబాబు, హోంమంత్రి ఎందుకు స్పందించడం లేదు?
- రౌండ్‌ టేబుల్‌ సమావేశంలో భూపిపాటి కిషోర్‌ డిమాండ్‌

కడప కార్పొరేషన్‌ : ఒంటిమిట్ట మండలం పెన్నపేరూరులో అగ్రవర్ణ అహంకారి గజ్జల వెంకటసుబ్బారెడ్డి దాడిలో గాయపడిన కదిరి ప్రభాకర్‌కు న్యాయం జరిగే వరకు పోరాడతామని దళిత ఫోరం అధ్యక్షుడు బూసిపాటి కిషోర్‌ స్పష్టం చేశారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో దళిత ఫోరం అధ్వర్యంలో జరిగిన రౌండ్‌ టేబుల్‌ సమావేశంలో కిషోర్‌ మాట్లాడుతూ పెన్నపేరూరు గ్రామాన్ని సందర్శించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

ప్రభాకర్‌కు న్యాయం చేసేందుకు తాము న్నామని భరోసా ఇచ్చారు. తమ ఉద్యమాల్ని చూసి భవిష్యత్తులో ఎస్సీలపై దాడి చేసే వారిలో భయం కలిగేలా చేస్తామన్నారు. రాజకీయ పార్టీల వైఖరిని ఎండగట్టేందుకు ప్రతి ఒక్కరూ కలిసి రావాలన్నారు. హోంమంత్రి అనిత, సీఎం చంద్రబాబు నాయుడు స్పందించకపోవడం బాధాకరమన్నారు. చంద్రబా


రౌండ్‌ టేబుల్‌ సమావేశంలో మాట్లాడుతున్న బూసిపాటి కిశోర్‌

బును విమర్శిస్తే క్షణాల్లో ప్రత్యక్షమయ్యే హోంమంత్రి అనిత దళితులపై దాడులు జరిగితే ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ప్రభాకర్‌కు తక్షణమే మెరుగైన వైద్యం అందించి, 20 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్‌ చేశారు. సీపీఎం సీనియర్‌ నేత నారాయణరెడ్డి మాట్లాడుతూ కదిరి ప్రభాకర్‌పై జరిగిన దాడిని దళిత సమాజంపై జరిగిన దాడిగా భావించాలన్నారు. ఈ సమావేశంలో వివిధ పార్టీల నాయకులు వెంకటశివ, రామ్మోహన్‌రెడ్డి, గురప్ప, చార్లెస్‌, కొండా సుబ్బయ్య, విజయ్‌ కుమార్‌(బూస్ట్‌), చిట్టిబాబు, శ్యాంసన్‌, లక్ష్మీనారాయణ, చంటి, రమణ, సీఆర్వీ ప్రసాద్‌, డాక్టర్‌ పెంచలయ్య, మునెయ్య, అవ్వారు మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అరాచక పాలన

కమలాపురం మాజీ ఎమ్మెల్యే పీ.రవీంద్రనాథరెడ్డి



వల్లూరు : టీడీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, ప్రత్యక్ష దాడులు, హత్యలు పెరిగిపోయాయని కమలాపురం మాజీ ఎమ్మెల్యే పి.రవీంద్రనాథరెడ్డి విమర్శించారు. విలేకరులతో గురువారం ఆయన మాట్లాడుతూ వినుకొండలో వైఎస్‌ఆర్‌సీపీ కార్యకర్తను అత్యంత పాశవికంగా హత్య చేయడం దారుణమన్నారు. టీడీపీ దాడుల్లో గాయపడిన వారిని పరామర్శించడానికి వెళ్లిన ఎంపీ మిథున్‌రెడ్డిపై రాళ్లతో దాడిచేయడం హేయమైన చర్య అన్నారు. ఇలాంటి పిరికిపంద చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. వినుకొండలో నడి రోడ్డుపై అందరూ చూస్తుండగానే వైఎస్‌ఆర్‌సీపీ కార్యకర్తను పాశవికంగా హత్య చేస్తే అది వ్యక్తిగత హత్యగా పోలీసులు చిత్రీకరించడం తగదన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన పార్లమెంటు సభ్యుడికే రక్షణ కల్పించలేని కూటమి ప్రభుత్వం సామాన్యులకు ఏం రక్షణ కల్పిస్తుందని ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడు మార్క్‌ రాజకీయాలు నడుస్తుండగా, ఆయన కుమారుడు లోకేష్‌ రెడ్‌బుక్‌ రాజ్యాంగం అమలవుతోందన్నారు. ప్రజాస్వామ్యంలో దాడులు సమంజసం కాదన్నారు.

త్వరలో బీఎస్‌ఎన్‌ఎల్‌ 4జీ సేవలు

కడప వైఎస్‌ఆర్‌ సర్కిల్‌ : స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో త్వరలోనే బీఎస్‌ఎన్‌ఎల్‌ 4జీ సేవలు అందించనున్నట్లు అనంతపురం బీఎస్‌ఎన్‌ఎల్‌ బిజినెస్‌ ఏరియా టెలికాం ప్రిన్సిపల్‌ జనరల్‌ మేనేజర్‌ పి.ముజీబ్‌ పాషా తెలిపారు. నగరంలోని బీఎస్‌ఎన్‌ఎల్‌ ప్రధాన కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌(టిసిఎస్‌) భాగస్వామ్యంతో ఈ 4జీ సేవలు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. దేశ వ్యాప్తంగా తమ సంస్థకు లక్ష టవర్లు ఉన్నాయన్నారు. కడప జిల్లాలో అందుబాటులో ఉన్న 460 టవర్లను 4జీకి అప్‌గ్రేడ్‌ చేస్తున్నట్లు తెలిపారు. 4జీ శాచురేషన్‌ ప్రాజెక్టులో భాగంగా 43 ప్రదేశాలకు ప్రతిపాదనలు పంపగా, 46 ప్రదేశాలకు అనుమతులు వచ్చాయన్నారు. ఇప్పటికే 20 4జీ టవర్లపై ట్రయల్‌ రన్‌ చేశామని తెలిపారు. ఇతర ప్రైవేట్‌ ఆపరేటర్లతో పోలిస్తే అతి తక్కువ ధరకే తమ సంస్థ 4జీ సేవలు అందుతాయని పేర్కొన్నారు. జిల్లాలో


మాట్లాడుతున్న పి.ముజీబ్‌ పాషా

2జీ/3జీ సిమ్‌లు కలిగిన వారంతా తమ కార్యాలయాల్లో ఉచితంగా 4జీ సిమ్‌ తీసుకోవాలని కోరారు. గతంలో పేపర్‌ ద్వారా దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఆధార్‌తో సిమ్‌ కార్డును అనుసంధానం చేసి ఉచితంగా కేవైసీ చేయించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ జనరల్‌ మేనేజర్‌ డి.బాల గంగాధర రెడ్డి, ఏజీయంలు బాలాజీ, లక్ష్మానాయక్‌, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నా రు.

విధి నిర్వహణలో అంకితభావం అవసరం

- విజిబుల్‌ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి
- మట్కా, క్రికెట్‌ బెట్టింగ్‌, గ్యాంబ్లింగ్‌పై చర్యలు
- నేర సమీక్షలో జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు

కడప అర్బన్‌ : పోలీసులు తమ వృత్తిపట్ల నిబద్ధత, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందాలని ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు సూచించారు. కడపలోని 'పెన్నార్‌ పోలీస్‌ కాన్ఫరెన్స్‌ హాల్‌'లో ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఆయన తొలిసారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల మధ్య వుంటూ విధులను నిర్వర్తించే 'విజిబుల్‌ పోలీసింగ్‌'పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పబ్లిక్‌ గ్రీవెన్స్‌ రిడ్రెస్సల్‌ సిస్టం)లో



నేర సమీక్షలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్‌ రాజు

వచ్చే ఫిర్యాదులను అత్యధిక ప్రాధాన్యతతో పరిష్కరించాలని కోరారు. గంజాయి నిర్మూలనకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక తప్పక అమలు చేయాలని ఆదేశించారు. ఎక్కడా మట్కా, క్రికెట్‌ బెట్టింగ్‌, గ్యాంబ్లింగ్‌, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగకూడదని, ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. క్రమశిక్షణకు మారుపేరుగా పోలీసులు జవాబుదారీగా వుంటూ చట్ట పరిధిలో


పాల్గొన్న పోలీసు అధికారులు

విధులు నిర్వహించాలని ఆయన సూచించారు. పోలీస్‌స్టేషన్‌, వాటి ఆవరణంతా పరిశుభ్రంగా వుంచాలన్నారు. విద్యార్థులతో తరచుగా మాట్లాడుతూ వారిని సమాజంలో భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేలా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్‌) లోసారి సుధాకర్‌, స్పెషల్‌ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ బ్యూరో అదనపు ఎస్పీ జి. వెంకటరాముడు, ఏఆర్‌ అదనపు ఎస్పీ ఎస్‌.ఎస్‌.ఎస్‌.వి.కృష్ణారావు, జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

రైలు కింద పడి ఇరువురు మృతి


షాలేం (ఫైల్‌)


యువకుడు(ఫైల్‌)

కమలాపురం : రైలు కింద పడి ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటనలు గురువారం వెలుగుచూశాయి. కమలాపురం పట్టణంలోని తూర్పు గండ్లూరు కాలనీకి చెందిన రాజుపాళెం షాలేంఅలియాస్‌ కిట్టు(21) బుధవారం అర్ధరాత్రి స్థానిక రైల్వే సమీపంలో షాలేం రైలు కింద పడి మృతి చెందాడు. రైల్వే పోలీసులు గురువారం ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని రిమ్స్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రైల్వే పోలీసులు తెలిపారు. మృతుడికి తల్లి భారతి, తండ్రి రాజు, ఇద్దరు సోదరులున్నారు. మృతికి కారణాలు తెలియరాలేదు.

కడప సమీపంలో.. మరొకరు

కడప కోటిరెడ్డిసర్కిల్‌ : కడప-కనుమలోపల్లె రైల్వే స్టేషన్‌ మధ్యగల రైలు పట్టాలపై యువకుడి మృతదేహాన్ని లోకో పైలెట్‌ సమాచారంతో రైల్వే పోలీసులు గుర్తించారు. మృతుడి వివరాలు తెలియకపోవడంతో కడప రిమ్స్‌ మార్చురీకి తరలించారు. మృత దేహాన్ని గుర్తించిన వారు కడప రైల్వే పోలీసులను సంప్రదించాలని సూచించారు.

స్విచ్‌ వేస్తే లైట్‌ వెలిగినట్లు పనులు జరగాలంటే కుదరదు

ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి

జమ్మలమడుగు : 'రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి కేవలం నెల రోజులైంది. శాసన సభ్యుల ప్రమాణ స్వీకారం కోసం అసెంబ్లీ సమావేశం జరిగింది. ఆ తర్వాత మళ్లీ అసెంబ్లీ సమావేశాలు జరగలేదు. ఇంతలోనే రేషన్‌ షాపు డీలర్లు, ఉద్యోగాలు, బదిలీలు, ప్రమోషన్లు అంటూ నా వద్దకు వస్తున్నారు. స్విచ్‌ వేస్తే లైటు వెలిగినట్లు వేగంగా పనులు జరగాలంటే కుదరదు'.. అని వైఎస్సార్‌ జిల్లా జమ్మలమడుగు ఎమ్మెల్యే సి.ఆదినారాయణరెడ్డి అన్నారు. గురువారం జమ్మలమడుగు పట్టణంలోని పలు సూపర్‌ మార్కెట్లలో రాయితీపై కందిబేడల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు మాత్రమే అయింది. పనులు చకచకా జరిపేందుకు తన వద్ద మంత్ర దండం లేదన్నారు. పనులు జరగాలంటే అసెంబ్లీ సమావేశాలు జరగాలన్నారు. తెల్లవారుజామున తన ఇంటి వద్దకు వచ్చి కూర్చుంటున్నవారి సమస్యలన్నీ వినడానికి తనకు రావణాసురుడిలా పది తలలు కావాలన్నారు. జమ్మలమడుగు పట్టణంలో ఇసుక అక్రమ రవాణా ఇష్టారాజ్యంగా జరుగుతోందని, ఈ అక్రమ రవాణాలో తనకు, టీడీపీ ఇన్‌చార్జి భూపేష్‌రెడ్డికి ఎలాంటి సంబంధం లేదన్నారు. అధికారులు ఇసుక


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి

ట్రాక్టర్లు పట్టుకుని లక్ష రూపాయల జరిమానా విధించాలన్నారు. భవిష్యత్తులో ఇసుక జోలికి వెళ్లాలంటే భయపడాలి.. లేదంటే ఇసుక ట్రాక్టర్లు అమ్ముకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్‌ షాపులను మరిన్ని పెంచే ఆలోచనలో ఉందన్నారు. పథకాలపై జగన్‌ బొమ్మ ఉంటే కట్‌ చేస్తామన్నారు. టిడ్కో ఇళ్లతోపాటు.. ఇళ్లు కట్టుకునే వారికి ఇప్పుడు ఇస్తున్న రూ.1.50 లక్షలు కాకుండా రూ.3.5 లక్షల వరకు లక్ష వరకు ప్రభుత్వం ఇచ్చే యోచన చేస్తోందన్నారు. నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించేందుకు కచ్చితంగా స్టీల్‌ ప్లాంట్‌తోపాటు గండికోటలో టూరిజం అభివృద్ధి చేస్తామన్నారు. రాజోలి ఆనకట్ట నిర్మాణంతోపాటు గండికోట ముంపువాసులకు పరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఇన్‌చార్జి భూపేష్‌రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్‌ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధం



విద్యుదాఘాతంతో దగ్ధమైన ఇంటిని పరిశీలిస్తున్న చైర్మెన్‌ వరప్రసాద్‌, తదితరులు

పులివెందుల రూరల్‌ : పులివెందుల పట్టణంలోని రాజీవ్‌ నగర్‌ కాలనీలో విద్యుదాఘాతంతో వైఎస్సార్‌సీపీ కార్యకర్తకు చెందిన ఇల్లు దగ్ధమైంది. ఇంటి లోని వంట సామగ్రి, నిత్యావసర సరకులతోపాటు ఫ్రిజ్‌ కాలిపోయాయి. సుమారు రూ.2 లక్షల వరకు నష్టం వాటిల్లింది. విషయం తెలుసుకున్న మున్సిపల్‌ చైర్మెన్‌ వరప్రసాద్‌, కన్వీనర్‌ గంగాధర రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మెన్‌ చిన్నప్ప, జేసీఎస్‌ ఇన్‌ఛార్జి పార్నపల్లి కిషోర్‌ సంఘటనా స్థలానికి వెళ్లి దగ్ధమైన ఇంటిని పరిశీలించారు.

సామగ్రి దగ్ధం

వేముల : మండలంలోని వేల్పుల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం మధ్యాహ్నం విద్యుదాఘాతంతో విద్యుత్తు సామగ్రి దగ్ధమైంది. పాఠశాలకు విద్యుత్తు సరఫరా చేసే ట్రాన్స్‌ఫార్మర్‌ వద్ద తీగల జాయింట్లు కలిసి అధిక విద్యుత్తు సరఫరా కావడంతో పాఠశాలకు వేసిన వైరింగ్‌ కాలిపోయిందని ఎంఈఓ చంద్రశేఖర్‌ తెలిపారు. 20 ఫ్యాన్‌లు, గదులలోని స్విచ్‌, బోర్డులు కాలిపోయాయన్నారు. సుమారు రూ.2లక్షల మేర నష్టం జరిగిందన్నారు.

విద్యుత్‌ ప్రమాదాలపై అప్రమత్తత అవసరం


మాట్లాడుతున్న ఎస్‌ఈ రమణ, సీఐ భాస్కర్‌రెడ్డి

కడప కార్పొరేషన్‌ : ప్రజలు విద్యుత్తు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీఎస్‌పీడీసీఎల్‌ కడప ఆపరేషన్‌ సర్కిల్‌ పర్యవేక్షక ఇంజినీరు ఎస్‌.రమణ, విజిలెన్స్‌ విభాగం సీఐ డి.భాస్కర్‌రెడ్డి తెలిపారు. స్థానిక విద్యుత్‌ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో పంట పొలాలకు విద్యుత్‌ కంచె ఏర్పాటు చేయడం చట్టరీత్యా నేరమని, కేసులు నమోదైతే పదేళ్ల వరకూ శిక్ష పడే అవకాశం ఉంటుందన్నారు. ఎత్తయిన లోడ్‌తో వెళ్లే వాహన డ్రైవర్లు పైన ఉన్న తీగలను గమనించి ముందుకెళ్లాలని సూచించారు. ఈదురు గాలులు, వర్షాలకు తీగలు తెగితే టోల్‌ ఫ్రీ నెంబర్‌ 1912కు, అధికారులకు తెలియజేయాలన్నారు. పొలాల్లో ట్రాన్స్‌ఫార్మర్లకు స్థలం కేటాయించుకుని వాటి వద్దకు ఎవరూ వెళ్లకుండా చూడాలన్నారు. విద్యుత్‌ లైన్ల కింద బోర్లు వేయరాదని, మోటారు, ట్రాన్స్‌ఫార్మర్‌కు మధ్య 20 నుంచి 30 మీటర్లు దూరం ఉండేలా చూసుకోవాలన్నారు. మోటార్ల యొక్క స్విచ్‌ (స్టార్టర్‌) ఆన్‌ అండ్‌ ఆఫ్‌ చేసేటప్పుడు రైతులు కాళ్లకు చెప్పులు, చేతికి రబ్బరు తొడుగు ధరించాలన్నారు. నీటిలో నిలబడి విద్యుత్‌ పరికరాలను తాకరాదని సూచించారు. తీగలను కట్టెలపై లాగడంతో ప్రజలు విద్యుత్తు ప్రమాదాలకు గురి అవుతున్నారన్నారు. పనులు సొంతంగా నిర్వహించకుండా సిబ్బందికి తెలియజేసి వారి ద్వారా మరమ్మతులు చేయించుకోవాలన్నారు.

అల్లాడుపల్లెలో అతిసారం విజృంభణ



ఇక్కడ కనిపిస్తున్న మహిళ పేరు లక్ష్మి. నాలుగు నెలల గర్భిణి. పక్కన ఉన్నది ఆమె కుమారుడు మూడేళ్ల మోహిత్‌. ఇరువురూ అతిసారం బారిన పడి ప్రొద్దుటూరులోని ఓ ప్రైవేట్‌ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. నాలుగు రోజుల కిందట వాంతులు, విరోచనాలు కావడంతో ఆసుపత్రికి వెళ్లారు. వీరు చికిత్స పొందుతుంటే ఇంటిల్లిపాదీ అక్కడే ఉండాల్సి వచ్చింది.

- ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న 15మంది చిన్నారులు
- కర్నూలుకు బాలుడి తరలింపు, ఐసీయూలో మరింతమంది
- శుద్ధజలం లేక కలుషిత నీరు తాగడం వల్లే అస్వస్థత

చాపాడు : అల్లాడుపల్లెలో అతిసారం విజృంభించింది. శుద్ధజలం సరఫరా లేకపోవడంతో కలుషిత నీటిని తాగిన పలువురు చిన్నారులు, పెద్దలు విరోచనాలు, వాంతులతో ఆస్పత్రిలో చేరారు. స్థానికుల వివరాల మేరకు... మండల కేంద్రం చాపాడుకు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న అల్లాడుపల్లెలో గత మూడు రోజులుగా అతిసారం విజృంభిస్తోంది.


గ్రామంలో మంచినీటి బోరు, వాటర్‌ ట్యాంకు వద్ద కలుషిత వ్యర్థాలు..

స్థానిక బీసీ, దాసరి కాలనీలకు చెందిన 16 మంది విరోచనాలు, వాంతులతో ప్రొద్దుటూరు ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు. వీరిలో ఒకరు వివాహిత కాగా ఏడాదికి పైబడి 15 ఏళ్ల వయస్సు కలిగిన పిల్లలే 15 మంది ఉన్నారు. ఆరేళ్ల శరత్‌ పరిస్థితి విషమించడంతో కర్నూలుకు తరలించారు. 15 ఏళ్ల శివ నిహాంత్‌ పరిస్థితి విషమించడంతో ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నారు. మరో 15 నెలల బాలుడు ప్రొద్దుటూరులోనే ఓ ఆసుపత్రి ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. గ్రామంలోని అంగన్వాడీ, ప్రాథమిక పాఠశాలకు వెళ్లేవారే. అక్షర, యశ్వంత్‌, విశ్వతేజ, నిఖిల్‌, తివిక్రమ్‌, నేహాంత్‌, అన్విత, విష్ణుకాంత్‌, మోహిత్‌ ప్రొద్దుటూరులో చికిత్స పొందుతున్నారు.

శుద్ధినీరు అందించని అధికారులు

అల్లాడుపల్లెలో కలుషిత నీరు తాగడంతోనే డయేరియా బారిన పడినట్లు స్థానికులు తెలిపారు. తాగునీటి బోరు ట్యాంకుకు సమీపంలోని వ్యర్థపు నీటి నిల్వలుండడంతో నీరు కలుషితమై, అదే నీరు కుళాయిలకు రావడం.. ఆ నీటిని కాలనీ వాసులు తాగడంతో వాంతులు, విరోచనాలయ్యాయి. అంగన్వాడీ కేంద్రంలోనూ ఆ నీరే ఇవ్వడంతో అధికంగా చిన్న పిల్లలు డయేరియా బారిన పడ్డారు. నాలుగు రోజులుగా గ్రామంలో డయేరియా విజృంభిస్తున్నా అధికారులు పట్టించుకోలేదని స్థానికులు చెబుతు


ప్రొద్దుటూరులో ఓ ప్రైవేటు ఆసుపత్రి వద్ద డయేరియా బాధిత కుటుంబీకులు


డయేరియా చికిత్స పొందుతున్న మూడేళ్ల విష్ణుకాంత్‌


డయేరియా బారిన పడిన ఆరేళ్ల బాలిక అక్షర.. పక్కనే బాలిక తల్లి

న్నారు. గురువారం మొక్కుబడిగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినా, కలుషిత నీటిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.